నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

ఒకే వేదికపై ఎమ్మెల్యే, మాజీ మంత్రి



నవతెలంగాణ-జహీరాబాద్

రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ఎమ్మెల్యే మాణిక్ రావు , డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీమంత్రి డాక్టర్ చంద్రశేఖర్, ఆయన తనయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి చరణ్, మాజీ కార్మిక నాయకులు రాములు యాదవులు ఒకే వేదికపై కనిపించడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. పండగకు వస్తున్న ముస్లిం మైనారిటీలు ఇరుపక్షాల నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడంతో జహీరాబాద్ ప్రాంతానికి ఉన్నే ప్రత్యేకత గంగా జమున తహసీబ్‌ను మరోసారి నాయకులు నెమరువేసుకున్నారు. ఎన్నికలప్పుడే పార్టీలు ఎన్నికల అనంతరం అభివృద్ధి లక్ష్యంగా జహీరాబాద్‌లో గతంలో పాలించిన నాయకులు బాగారెడ్డి, మహమ్మద్ ఫరీదోద్దీన్, గీతారెడ్డి, చంగల్ బాగన్న బాటలోనే మాణిక్ రావు, చంద్రశేఖర్‌లు కూడా కొనసాగడం ఎంతో హర్షించదగ్గ విషయమని నాయకుల్లో చర్చ కొనసాగింది.

పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

జ్యోతిబా పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడదామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో కేకే భవన్‌లో జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ సామాజిక న్యాయం, కుల, మత తారతమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బాపులే ఆశయమన్నారు. సామాజిక న్యాయం, కల్పించిన భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాని స్థానంలో కుల, మత విద్వేషంతో కూడిన మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యమన్నారు. మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే జరిగేది ఇదేనన్నారు. ప్రజలు చైతన్యంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీనీ ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, నాయకులు అశోక్, కృష్ణ రమేష్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీలు

- ఆ కమిటీ ద్వారానే సంక్షేమ పథకాల అమలు
- ఒకరికి రూ.6 వేల జీతమిచ్చే యోచన
- జన్మభూమి, వాలంటీర్ల మాదిరి ఇక్కడ కూడా
- ఎన్నికల తర్వాత విధివిధానాల ప్రకటన
- ఉమ్మడి మెదక్ జిల్లాల్లో 1615 పంచాయతీలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇందిరమ్మ కమిటీల పేరిట గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఏపీలో పనిచేసిన జన్మభూమి కమిటీల మాదిరి రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను వేయాలనుకుంటుంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ కమిటీల వ్యవస్థ ఏర్పాటు గురించి కసరత్తు చేసి తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర స్థాయి అధికార యంత్రాగానికి సూచించినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే గ్రామ పంచాయతీ ఎన్నికలు రానున్నాయి. ఆ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించాలనే పట్టుదలతో ఉన్న కాంగ్రెస్ గ్రామ స్థాయిలో సంక్షేమ పథకాల్ని లబ్ధిదారులకు చేరవేసేందుకు ప్రభుత్వానికి విశ్వసనీయంగా పని చేసే ఇందిరమ్మ కమిటీల్లో నమ్మకస్తుల్ని నింపే అవకాశముంది.

1615 పంచాయతీలు

ఉమ్మడి మెదక్ జిల్లాలో 1615 గ్రామ పంచాయతీలున్నాయి. సంగారెడ్డి జిల్లాలో 647, సిద్దిపేట జిల్లాలో 499, మెదక్ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల వారిగా ఇందిరమ్మ కమిటీలు వేసే అవకాశముందంటున్నారు. ఒక్కో గ్రామంలో ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్ని లబ్దిదారులకు చేరవేస్తారు. సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా మంజూరీ విషయంలోనూ ఇందిరమ్మ కమిటీలు కీలకం కానున్నాయి. క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి నమ్మకంగా ఉంటూ పని చేసేలా కాంగ్రెస్‌కు అనుకూలమైన వ్యక్తులతోనే ఇందిరమ్మ కమిటీలు నియమించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలకు సంబంధించి రూ.500 గ్యాస్ పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు భరోసా, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం వంటి పథకాలను కూడా ఇందిరమ్మ కమిటీలు పర్యవేక్షించనున్నాయంటున్నారు. ఈజీఎస్ పనులు, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధికి సంబంధించిన పనుల్ని కూడా ఈ కమిటీలు చూడనున్నాయి.

ఏపీ తరహాలో ఇక్కడ ఇందిరమ్మ కమిటీలు

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జన్మభూమి కమిటీలను వేసింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, అభివృద్ధి పనులు, ఇతర మంచి చెడులన్నీ కూడా జన్మభూమి కమిటీలే చూశాయి. ఇసుక పర్మిషన్లు, వివిధ సర్టిఫికెట్ల ధృవీకరణ, సంక్షేమ పథాలకు అర్హుల గుర్తింపు, ఎంపిక విషయంలోనూ జన్మభూమి కమిటీలు క్రియాశీలంగా పనిచేశాయి. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనూ అదే తరహాలో వాలంటీర్ల వ్యవస్థను పెట్టారు. ప్రభుత్వం అందించే పెన్షన్స్, ఇతర పథకాల్ని నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే అందించే వ్యవస్థ పనిచేస్తుంది. జన్మభూమి కమిటీల్లో టీడీపీ సానుభూతి పనులు, వాలంటీర్లలో వైసీపీ సానుభూతి పనులనే పెట్టారు. అదే మాదిరి రాష్ట్రంలోనూ ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ సానుభూతి పనుల్నే పెట్టే పరిస్థితి ఉంటది. ఇందిరమ్మ కమిటీల్లో కన్వీనర్‌కు రూ.6 వేల వేతనం ఇవ్వనున్నారు.

ఎన్నికల తర్వాత మార్గదర్శకాలు

పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన మార్గదర్శకాల్ని ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. కాంగ్రెస్ పాలన వినూత్నంగా ఉండేలా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. గతంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలుండేవి. వాటికి రెండేళ్లకోసారి ఎన్నికలు జరిగేవి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థకు బదులు మదర్స్ కమిటీల పేరిట కొత్త వ్యవస్థను తెచ్చింది. అలాగే గ్రామ స్థాయిలో ప్రభుత్వానికి అనుసంధానంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజల్లో మరింత పట్టు పెంచుకునేందుకు అవకాశముంటుంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత జూన్ చివర్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు రానున్నాయి. అంత ముందే ఇందిరమ్మ కమిటీలను వేస్తారా..? లేక పంచాయతీ ఎన్నికల తర్వాత కొత్త పాలక వర్గం ఏర్పడిన తర్వాత కమిటీలను వేస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది.

జ్యోతి రావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-పటాన్‌చెరు

జ్యోతి రావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. గురువారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో సీపీఎం పార్టీ అధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలోని అసమానతల కోసం కృషి చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం బి సీ,ఎస్ సి, ఎస్ టి లకోసం అనేక కార్య క్రమాలు చేశారన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం కరువైందని అన్నారు. దళితుల, బిసిల పైనా అనేక దాడులు జరుగుతున్నాయని, రక్షణ కరువైందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. మతాల మధ్యన చిచ్చు పెట్టి బీజేపీ ప్రభుత్వం ఓట్లతో పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. సామాజిక అసమానతలపైన కేంద్ర ప్రభుత్వం మాట్లాడడం లేదన్నారు. అందు కోసం జ్యోతి రావు పూలేను ఆదర్శంగా తీసుకుని పని చేయాలన్నారు. ప్రజల మధ్యన అనేక గొడవలు సృష్టిస్తుందన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికలలో మతోన్మాదంకు వ్యతి రేకంగా కృషి చేస్తూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంను ఓడించాలని, అదే జ్యోతి రావు పూలేకు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం అడివయ్య, సీపీఎం నాయకులు బి నాగేశ్వరరావు, యాఖ రామచంద్ర మూర్తి, జయకుమార్, జయరామ్, ఆనంద్, శ్రీనివాస్, మల్లేష్, విష్ణు పాల్గొన్నారు.

మతోన్మాద కార్పొరేట్ శక్తులను అధికారంలోకి రానివ్వొద్దు

- రైతు సంఘం జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు బి.నర్సింహారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

రైతుల హక్కులు రక్షించేందుకు మతోన్మాద కార్పొరేట్ శక్తులను అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బి. నరసింహ రెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా సుందరయ్య భవన్ వద్ద అఖిల భారత కిసాన్ సభ 89 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత కిసాన్ సభ రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ. నరసింహారెడ్డి ఎఐకేఎస్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ వలస పాలనకు, భూస్వామ్య పీడనకు, కంపెనీ వ్యవసాయకు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లుబికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమంలో ఉత్తర ప్రదేశ్ లక్నో వేదికగా ఏప్రిల్ 8 1936 అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగిందన్నారు. స్వామి సాజనంధ సరస్వతి అధ్యక్షులు, ఆచార్య ఎన్ జి రంగా ప్రధాన కార్యదర్శిగా సుందరయ్య అఖిల భారత కార్యదర్శి గా తొలి అఖిల భారత కిసాన్ సభ జాతీయ కమిటీ ఏర్పాటు జరిగిన్నారు. నీలి మందు తోటల్లో బలవంతం సాగుకు వ్యతిరేక రైతు పోరాటానికి, బీహార్ ఛాపరాన్‌లో గాంధీ, రాజేంద్ర ప్రసాద్ నాయకత్వం వహించారు, అని అన్నారు.భూములు హక్కు పోరాటం అఖిల భారత కిసాన్ సభ నిర్వహించి విజయవంతం చేసిందన్నారు. సాగు దారులకు భూములు పై హక్కు డిమాండ్‌ను జాతీయ డిమాండ్‌గా మార్చిందన్నారు. ప్రపంచ ఖ్యాతిని పొందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలలో అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో నిర్వహించాలని అన్నారు. ప్రస్తుత దేశం లో కార్పొరేట్ వ్యవసాయం కు వ్యతిరేకంగా జరుపుతున్న పోరాటం లో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య భాగస్వామి అని అన్నారు .కార్పొరేట్ వ్యతిరేక పోరాట దినోత్సవం గా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం లేదని అన్నారు. రైతు ఉత్పత్తుల మద్దతు ధరలకు గ్యారంటీ ఇవ్వని ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి మోడీ గ్యారంటీ స్లోగన్ అందుకున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద కార్పొరేట్ శక్తులను అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు రత్నం, రఘుపతి, దత్తు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలపై పోరాడుదాం

- దేశంలో బీసీ కులగణన మోడీ ప్రభుత్వం ఎందుకు చేయడం లేదు...?
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- నారాయణఖేడ్‌లో మహాత్మ జ్యోతిభా పూలే 197వ జయంతి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

మహాత్మ జ్యోతిభా పూలే 197వ జయంతి కార్యక్రమాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), అంబేద్కర్, దళిత సంఘాల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ అంబేద్కర్ భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మాట్లాడుతూ మూడు వేల ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్ట జూస్తుందన్నారు. లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం కేంద్రంలోని మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలన్నారు. తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్నికాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ జిల్లా సహాయ కార్యదర్శి దాస్ జిల్లా కమిటీ సభ్యులు మోషప్ప చంద్రశేఖర్ సిఐటియు నాయకులు సతీష్ డివైఎఫ్ఐ నాయకులు అరుణ్ ఎస్ఎఫ్ఐ నాయకులు బాలాజీ అంబేద్కర్ యువజన సంఘం నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు కాన్సిరాం, యువ న్యాయ వాది ద్యాని, కలుగీత కార్మిక సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు నరేం దర్ దళిత ప్రజాసంఘాల నాయకులు అనుముల తుకారం సాయిలు మారుతి రాజ్ కుమార్ నర్సింలు సంజీవ్ భాస్కర్ బాబురావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో..

ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో బీసీ కులగనన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. అణగారిన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ సెట్, రమేష్ చౌన్ బూజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

- సమ సమాజం నిర్మిద్దాం
- జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్



నవతెలంగాణ-సదాశివపేట

సమాజంలో ఉన్న అన్ని రకాల అసమానతలను నిర్మూలించాలని, సామాజిక న్యాయం వర్ధిల్లాలని, సమ సమాజ నిర్మాణం కోసం జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రాబోయే కాలంలో పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజ్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగా సదాశివపేట బస్టాండ్ దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి సీపీఐ(ఎం) నాయకత్వం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న అసమానతల కోసం అన్ని రకాల వివక్షలు అంతం కోసం పోరాడిన మహా సంఘ సంస్కర్త అని అన్నారు. సమాజం అభివృద్ధి కావాలంటే విద్య అనేది చాలా కీలకమని భావించి దేశంలో మొట్టమొదటిసారిగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయురాలుగా తీర్చి దిద్దిన మహా నాయకుడు జ్యోతిరావు పూలే అన్నారు. దేశంలో అనేక మందికి విద్య నేర్పించిన మొట్టమొదటి గురువన్నారు. కానీ ఇప్పటికి ఇంకా సమాజంలో స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా అంటరాంతనం కులవివక్షత కొనసాగుతుందన్నారు, సామాజిక న్యాయం అమలు కోసం ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలన్నారు. పాలకవర్గాలు సమాజంలో ప్రజలను చైతన్యపర్చి అందరికీ విద్య అందేటట్టు కృషి చేయాలన్నారు జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రాబోయే కాలంలో సమసమాజ నిర్మాణం కోసం సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ సిపిఎం నాయకులు టీ.అనిల్, భూషణం, శ్రీకాంత్, మల్లేశం, మహేష్, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనువాదాన్ని ఓడిద్దాం-రాజ్యాంగాన్ని గెలిపిద్దాం

- మహనీయులు అంబేద్కర్ పూలే బాటలో నడుద్దాం
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య యాత్ర
- నారాయణఖేడ్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

సామాజిక చైతన్య యాత్ర సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో పట్టణంలో రాజ్యాంగం రిజర్వేషన్లు రక్షణ కోసం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు అంబేద్కర్ భవనం దగ్గర బైక్ యాత్రను అంబేద్కర్ యువజన సంఘం నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు కాన్సిరాం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయులను స్మరించుకునేదన్నారు. వారు చేసిన పోరాటాలు త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే విద్య కోసం మహిళా జాతి విముక్తి కోసం కృషి చేశారన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కులవివక్ష అంటరానితనంపై అసమాన తలపై పెద్ద ఎత్తున పోరాడిన యోధుడని, రాజ్యాంగం అందించి దేశ దశ దిశ మార్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. వారి జయంతి ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని మనువాదుల కుట్రల నుంచి రక్షించుకోవాలని ప్రభుత్వ రంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవడం కోసం పోరాటాలు నిర్వహిద్దామన్నారు. మనువాదాన్ని ఓడించాలని రాజ్యాంగాన్ని గెలిపించాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు బి ప్రవీణ్, దాస్, జిల్లా కమిటీ సభ్యులు మోషప్ప, చంద్రశేఖర్, అంబేద్కర్ కెవిపిఎస్ ఎస్ఎఫ్ఐ సిఐటియు ప్రజాసంఘాల నాయకులు సతీష్ యువ న్యాయవాది ద్యాని, భీమ్ సేన్, పాస్టర్ బాబురావు, అర్జున్, శివాజీ, ప్రశాంత్, విజయ్,నవీన్, కృష్ణ, వినోద్,రాజశేఖర్ జైపాల్, మారుతి, నర్సింలు, రాజ్ కుమార్, సంజీవ్, నిరంకర్, రాకేష్, సచిన్, రఘు, బాబురావు, నారాయణ, శంకర్, భీమ్ వంశీ, నిఖిల్, సూరి, బాలాజీ, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బాపూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదామన్నారు. సామాజిక న్యాయం, కుల, మత తార తమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బాపులే ఆశయమన్నారు. సామాజిక న్యాయం ,కల్పించిన భారత రాజ్యాంగాన్ని సమూలంగా మర్చి దాని స్థానంలో కుల ,మత విద్వేషంతో కూడిన మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యమన్నారు. ప్రజలు చైతన్యంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు , శ్రీకాంత్, కార్తీక్, రవి,రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ.లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

సామాజిక న్యాయం కోసం, రాజ్యాంగాన్ని కాపాడుకుందామని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా కమిటీ అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా "రాజ్యాంగం-సామాజిక న్యాయం-ఉద్యోగుల హక్కులు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమానువేసి ఘన నివాళులర్పించారు. ఈ సెమినార్‌లో వక్తగా పాల్గొన్న రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి చట్టపరంగా పేదలకు అందించడం జరుగుతోందన్నారు. కాని నేడు భారత రాజ్యాంగానికి పెను ప్రమాదం ముంచుకొచ్చిందన్నారు. పాలకులు భారత రాజ్యాంగంలోని లౌకిక, సామ్యవాద పదాలను తొలగిస్తామని, ఇప్పటికే అట్రాసిటీ ఆక్ట్‌ను కోరలు పీకిన పాములాగా మార్చి వేశారు, స్వతంత్ర సంస్థలైన ఎన్ఐఎ, ఈడి, సిబిఐ ,ఎసిబి , న్యాయ వ్యవస్థ ఎన్నికల కమిషన్ తదితరాలన్నీ ప్రభుత్వ కనుసనల్లో ఆపరేట్ అవుతున్న విధానం చూస్తున్నామన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మహిళలు, దళితులు, గిరిజనులు మైనారిటీలపై వివక్షత, దాడులు పెరుగుతున్నాయన్నారు. .ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధంగా పార్లమెంటు సమావేశాల్లో ప్రజా సమస్యలు కనీసం చర్చకు రావడం లేదమన్నారు. అవినీతిపరులు, క్రిమినల్ కేసులు ఉన్నవాళ్లు, అపర కుబేరులు పార్లమెంటు సభ్యులుగా మారుతున్నారన్నారు. భారత రాజ్యాంగం మరింత పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పి. శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి .సాయిలు, జిల్లా కార్యదర్శులు వి.అనురాధ, ఆర్. సింహాచలం నాయకులు జి. ప్రభాకర్, జగన్మోహన్, మునేష్, రవీందర్, విజయానంద్, మనోహర్, శంకర్, రమేష్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వాతంత్ర ఉద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తాం



నవ తెలంగాణ-కొండాపూర్

ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలో చీమలుదారి కోనాపూర్, మునిదేవునిపల్లి ఆయా గ్రామాలలో జెండా ఆవిష్కరణ, సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కూరాకుల రాజయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా రైతాంగాన్ని సమీకరించుటలో ఏఐకేఎస్ ప్రముఖ పాత్ర పోషించిందన్నారు. అదేవిధంగా దున్నేవానికే భూమి కావాలని భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా పీడిత తాడిత రైతాంగాన్ని సమీకరించి తెలంగాణలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా భూ సంస్కరణల చట్టాన్ని సాధించిన చరిత్ర కిసాన్ సభదన్నారు. కానీ నేడు వ్యవసాయమే బహుభారంగా తయారైందని పాలకుల నిర్లక్ష్యం ఫలితంగా రైతాంగం తీవ్రమైన అప్పులలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో గద్దె దింపడం కోసం రైతాంగం సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.నర్సింలు మండల నాయకులు గోపాల్, నర్సింలు, రైతు సంఘం జిల్లా నాయకులు శీను, మామయ్య, మాణిక్యరెడ్డి, రైతులు, కిష్టయ్య, చంద్రయ్య, బందేల రత్నయ్య, రాజు, శాంతమ్మ, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో వ్యర్థాలను తగలబెట్టి

- అగ్ని ప్రమాదం జరిగితే బాధ్యులెవరు
- పట్టించుకోని పిసిబి అధికారులు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

అసలే వేసవి, పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటే మరోవైపు కొన్ని పరిశ్రమల్లో తమ తమ వ్యర్థాలను పరిశ్రమంలోనే తగలబెడుతున్నారు. దీంతో అగ్ని ప్రమాదం జరిగితే దీనికి బాధ్యులెవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. బొల్లారం పారిశ్రామికవాడలో వ్యర్థాలను తగలబెట్టడంతో దట్టమైన పొగలు వస్తుండడంతో స్థానికులు ఎక్కడ అగ్నిప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు తమ నిర్లక్ష్య ధోరణి వైఖరితో వ్యర్థాలను రాంకీకి తరలించాల్సి ఉండగా వ్యయ ప్రయాసాలతో కూడుకోవడంతో తమ తమ వ్యర్థాలను పరిశ్రమలలోనే తగలబెడుతున్నారు. పరిశ్రమలు తమ వ్యర్థాలను బయటకు పంపకుండా పరిశ్రమంలోనే తగలబెడుతున్నారు. పరిశ్రమలపై నిఘా ఉంచాల్సిన కాలుష్య నియంత్రణ మండలి పిసీబి అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వ్యర్థాలను తగలబెడుతున్న పరిశ్రమలపై కఠిన తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

గురుకుల పాఠశాలను సందర్శించిన టీఆర్ఇఐ సొసైటీ సెక్రెటరీ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాలను గురువారం టీఆర్ఇఐ సొసైటీ సెక్రెటరీ రమణకుమార్ సందర్శించి హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మరుగుదొడ్లు, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. అలాగే ఎల్?అండ్?టి సహకారంతో నూతనంగా నిర్మించిన తరగతి గదిని పరిశీలించి ఎల్?అండ్?టీ సంస్థప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల మీద శక్తిని పరీక్షించుటకు వారితో బోధన చేయించారు,పరిశీలించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సురభి చైతన్య, డిప్యూటీ వార్డెన్ హైమా, పాఠశాల, సిబ్బంది ఉన్నారు.

నవతెలంగాణ

సంగారెడ్డి

2

శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 | www.navatelangana.com

పోర్ట్ ఫోలియో జడ్జి మాధవిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంగారెడ్డి గౌరవ పోర్ట్ ఫోలియో జడ్జి మాధవిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ నెల 19 న న్యాయవాదుల వార్షికోత్సవ విందుకు ఆహ్వానం పలికారు. అదనపు జె.సి.జె. కోర్టు మంజూరుకై వినతి పత్రం సమర్పించారు. న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు సూర్ రెడ్డి, అంబరీష్, రమేష్, అశోక్, ఆంజనేయులు, లలిత, మాధవి, వీర మహేందర్, నిజామొద్దీన్, జ్ఞానోబా, పెంటయ్య, రమాదేవి, వినోద్ కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

అలై భలై కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఈద్గా దర్గా వద్ద నిర్వహించిన అలైభలై కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్‌లు పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

అలైబలై కార్యక్రమంలో భూపాల్ రెడ్డి

పట్టణంలోని రంజాన్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రూబిన నజీబ్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, కొండాపూర్ ఎంపిటిసి రాజు నాయక్. మండల పార్టీ ప్రెసిడెంట్ పరమేష్ రుద్రారం సర్పంచ్ ప్రభాకర్, రైతుబంధు అధ్యక్షుడు సత్యపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, దత్తు కుర్మా, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



- కుల రహిత సమాజం కోసం పోరాడుదాం
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్

నవతెలంగాణ-సంగారెడ్డి

మహాత్మా జ్యోతి బాపూలే స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం పోరాడుదామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్ కోరారు. గురువారం మహాత్మ జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పోరాడటమే మహాత్మ జ్యోతిబా పూలేకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే సంఘ సంస్కర్తగా తన జీవితమంతా సమాజంలో ఉన్న పీడిత వర్గాల కోసం పోరాడారని, ఆయన స్ఫూర్తి తో కుల వివక్ష, అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడుదామన్నారు. రాజ్యాంగ రక్షణకు సామజిక న్యాయం కోసం పోరాడుదామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, నాయకులు మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రామచంద్రాపురం:

మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి పురస్కరించుకుని గురువారం రామచంద్రాపురం డివిజన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన ఆలోచనలు,ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారితో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, ఆదర్శ్ రెడ్డి, ఎడ్ల రమేష్, బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కావలి శ్రీరాములు, దశరథ్, పెంటయ్య స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భేల్ టౌన్‌షిప్‌లో ...

రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్‌లో గురువారం భేల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భేల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజా, శ్రీనివాస్ రావు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భేల్ అధికారులు, ఓబీసీ నాయకులు రామ్ రాజ్, నాగమోహన్, యూనియన్ నాయకులు కృష్ణంరాజు, రెహమాన్ హరీష్ బాబు, బాల్ రాజ్ నాయక్, ప్రభాకర్, హరి సింగ్, వెంకటేశ్వర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమీన్పూర్ లోని అనాథాశ్రమం, వృద్ధాశ్రమంలో ఓబీసీ నాయకులు మిఠాయిలను పంచిపెట్టారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బి ఆఫీస్ పక్కన గల జ్యోతిబాపూలే విగ్రహానికి మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంజీరా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు, బీసీ నాయకులు మాణయ్య మాట్లాడుతూ జ్యోతిబాపూలే సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయసాధనకు ప్రతిఒక్కరు పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంజీరా స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి విట్టల్, సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట హరి హర కిషన్, కుమ్మరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, మల్లయ్య మచ్చేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆల్ ఇండియా సైనిక్ దళ్ అధ్యక్షుడు బోడపట్ల సంపత్ నేతృత్వంలో జ్యోతి బాపులే జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలెకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు టీఎస్ జాక్ సాయమొల్ల విజయ్ గౌడ్, దళిత రత్న కాసాల అంబదాస్, అరబ్ గూడేం రాజు, చందు నర్సింగరావు, వీరేష్ ,ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సదాశివపేట

మహత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సదాశివపేట పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. అదేవిధంగా జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చింత ప్రభాకర్ మాట్లాడుతూ పూలే సేవలను, ఆశయాలను కొనియాడారు. యువత జ్యోతిరావు పూలే అడుగుజాడలో నడవాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహత్మ జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతాగోపాల్, బీసీ సంఘం అధ్యక్షుడు వాజీద్, బీసీ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట

భారతీయ సామాజిక సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేస్తామని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ అన్నారు. జోగిపేటలో సిఐటియు కార్యాలయంలో గురువారం జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపడానికి సత్యశోధక్ ఏర్పాటు చేసి కుల వివక్షతకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో సేవ చేశారన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు దేశంలో మొట్టమొదటి విద్య పాఠశాల ఏర్పాటుచేసి అనేకమంది మహిళలకు పేదలకు బడుగు బలహీన వర్గాలకు విద్యనందించిన గొప్ప మహనీయులు మహత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేశం, కృష్ణ, రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, పాల్గొన్నారు.















ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

జోగిపేట్ కమిటీ అధ్వర్యంలో స్థానిక ఎస్సీ హాస్టల్లో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,శ్రీకాంత్, కార్తీక్, రవి,రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో. ....

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా జోగిపేటలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి బి నాగభూషణం, ప్రజా సంఘాల నాయకులు వెంకటేశం, పొట్టిగల్లమోహన్, మోగులయ్య విద్యాసాగర్, డి,దుర్గయ్య, పోచయ్య పాల్గొన్నారు.

ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ పండగ

మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు పోటీ పడ్డ నాయకులు

ఈద్గా వద్దకు వచ్చి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో ఈద్-ఉల్-ఫితర్ పండగ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం 8 గంటలకు జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన ఈద్గా వద్ద, వివిధ వార్డుల్లోని మసీదులలో, ఝరా సంఘం, కోహిర్, న్యాల్కల్, మొగుడంపల్లి మండలాలలోని గ్రామాలలో ఉన్న ఈద్గాల వద్ద ముస్లిం మైనారిటీలు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ ముగింపు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జహీరాబాద్ పట్టణంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం నుండే ప్రజలు పెద్ద సంఖ్యలో ఈద్గా మైదానానికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలని, వర్షాలు కు రియాలని, లౌకికత్వాన్ని కాపాడేందుకు అందరూ కృషి చేయాలని అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులతో పాటు తమ బంధువులు స్నేహితులు ఇతర మతాల వారికి చెందిన వారికి ఇంటి వద్దకు వెళ్లి మిఠాయిలు పంచుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

పోటీ పడ్డ నాయకులు

ఈద్గా మైదానం వద్ద ఎమ్మెల్యే మాణిక్యరావు ముస్లిం మైనారిటీల వస్త్రధారణతో వచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్లు ప్రార్థనలో పాల్గొని ముస్లిం మైనారిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి చరణ్‌లు వారి బృందంతో వచ్చి ముస్లిం మైనార్టీల ప్రార్థనలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయా పార్టీలకు చెందిన నాయకుల ఇండ్ల వద్దకు వెళ్లిన నాయకులు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాణిక్యరావు ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ డీసీఎంఎస్ చైర్మన్ మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మాజీ టీఎస్ ఐడిసి చైర్మన్ మహమ్మద్ తనివిర్ ఇంటికి వెళ్లి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి చెందిన నాయకులు అత్తరు కోరి ఇంటికి వెళ్లి తేనేటి విందును స్వీకరించారు. ఆయా పార్టీలకు చెందిన నాయకులు ముస్లిం మైనార్టీలను కలిసేందుకు పోటీలు పడ్డారు.

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పర్వ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ జిన్నారం ఎంపీపీ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సోల క్ పల్లి మాజీ దాసరి శ్రీకాంత్ రెడ్డి, శివానగర్ మాజీ సర్పంచ్ పూజారి రాజు, మహేష్ గౌడ్, నర్సింలు రాము సుధాకర్ రవీందర్ బండమీద శీను ,శ్రీరాములు కృష్ణారెడ్డి గోపాల్ రెడ్డి, సాజిద్, బాల్ రాజ్ ముస్లిం సోదరులు సోదరులు నాయకులు పాల్గొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్నారం, శివానగర్ సోలక్పల్లి జిన్నారం, గడ్డపోతారం అలీ నగర్ కిష్టయ్య పల్లి కాజిపల్లి, కొడకంచి, ఇస్లాంపూర్, మంగంపేట, జంగంపేట, వావిలాల లక్ష్మీపతి గూడెంలతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పవిత్ర రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

రంజాన్ పర్వదినం హిందూ, ముస్లిం సఖ్యతకు నిదర్శనంగా నిలుస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో జరిగిన రంజాన్ వేడుకల్లో కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదులో ముస్లింలతో కలిసి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ముస్లిం సోదరులతో అలయ్ బలయ్ చేశారు. అనంతరం కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మున్సిపాలిటీలోని పేద ముస్లింలకు అన్నివేళలా సహాయ సహకారాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కౌన్సిలర్ చంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ మునీర్, కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు వెంకటయ్య, మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు, ఖధీర్, ఖాసీం, బషీర్, ఇమ్రాన్, ముస్లిం సోదరులు, స్థానికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

సోదర భావానికి ప్రతీక రంజాన్ పండుగని మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి అన్నారు. గురువారం బొల్లారంలోని ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొలను బాల్ రెడ్డిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎం.పి.పి కొలను రవీందర్ రెడ్డి, బొల్లారం మునిసిపల్ కౌన్సిలర్ జైపాల్ రెడ్డి, వేణుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

కోహిర్-నవతెలంగాణ

కోహిర్ మండలంలోని కోహిర్‌తో పాటు బిలాల్పూర్, మనియర్ పల్లి, కవేలి, దిగ్వాల్ చింతల్ గట్టు, పిచరాగడి సజ్జాపూర్ మదిరి కవేలి మాచిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్ద ముస్లింలు సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి చిన్న పెద్ద తారతమ్యం లేకుండా పరస్పరం అలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్లు, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో ముస్లిం సోదరులు పవిత్ర పండుగ రంజాన్‌ను కుల మతాలకతీతంగా ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ముస్లిం సోదరులు మసీదుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్పొరేటర్లు పుష్ప, సింధు, తెల్లాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ లలిత సోమిరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్దకు వెళ్లి ముస్లింలను కలుసుకొని ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. హిందువులు ముస్లిం సోదరుల వద్దకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు నెలరోజులపాటు కఠిన ఉపవాసాలతో ఉండి అల్లా దయతో నమాజ్‌తో ప్రార్థన చేసి మండలంలోని న్యాల్‌కల్, మిర్జాపూర్ (బి), అత్నూర్, హద్నూర్, చాల్కి, రేజింతల్, తదితర గ్రామాలలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నూతన వస్త్రాలు ధరించి ఉదయమే ముస్లిం సోదరులందరూ ఈద్గాల వద్ద ప్రార్థన చేశారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు గౌసోద్దీన్ తన నివాసానికి కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి విచ్చేసి ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , మండల నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, గౌసోద్దిన్, రఫీయోద్దీన్, ముంగి శ్రీనివాస్ రెడ్డి , గ్రామ ముస్లిం సోదరులు తదితరులున్నారు.

నవతెలంగాణ-పుల్కల్

ముస్లిం మైనార్టీ సోదరులు గురువారం రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంజాన్ నెల ప్రారంభం నుంచి ప్రతి ముస్లిం మైనార్టీలు ఆడ మగ చిన్నా పెద్ద తేడా లేకుండా 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి చివరి రోజు రంజాన్ పండుగను పండుగను చేసుకుం టారు. ప్రతి ఒక్కరూ నూతన వస్త్రా_లు ధరించి ఆయా గ్రామాలలోని ఈద్గాల వద్దకు చేరుకొని అక్కడ దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తలుచుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు అలాయి బలాయి అలింగణం తీసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం తీపి వంటకాలు చేసి కుల మత బేధాలు లేకుండా ఎలాంటి తాంతమ్యాలు లేకుండా ఎవరికి తోచిన కాడికి వారు దానధర్మాలు చేశారు. ఈద్గాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లు చేశారు.

















రాజ్యాంగం రిజర్వేషన్ల హక్కుల సాధన కోసం పోరాటం



నవతెలంగాణ -కొండాపూర్

మండల పరిధిలో తెర్పోల్ గ్రామం నుంచి కొండాపూర్ గ్రామం వరకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో సామాజిక చైతన్య బైక్ ర్యాలీ నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఉపాధ్యక్షులు నర్సింహ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. నర్సిములు సీఐటీయూ జిల్లా నాయకులు బాబురావులు జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. మహాత్మా జ్యోతి రావ్ పూలే జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లో నడుద్దామని రాజ్యాంగం రిజర్వేషన్లు హక్కుల సాధన కోసం పోరాడుదామన్నారు. సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే విద్య కోసం మహిళా జాతి విముక్తి కోసం పోరాడిన మహనీయుడరన్నారు. డాక్టర్ బి.అర్ అంబేద్కర్ కులవివక్ష అంటరానితనంపై అసమానతలపై పెద్ద ఎత్తున పోరాడిన మహనీయుడని వారి జయంతులు ఘనంగా నిర్వహించుకోవాలన్నారు సాటి మనిషిని మనిషిగా చూడలేని మనువాదాన్ని మట్టుబెట్టాలని, మనువాదుల కుట్రల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందామన్నారు. ప్రభుత్వ రంగాన్ని, కాపాడుకోవడం కోసం విద్యా వైద్యం ఉపాధికోసం పోరాటాలు నిర్వహిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీను, మధుకర్, వెంకటేశం, రాజు, సంపత్, ప్రమోద్, ప్రవీణ్, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

- సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి ఎస్ మహిపాల్



నవతెలంగాణ-జహీరాబాద్

మహాత్మా జ్యోతి బా పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో జ్యోతి బాపూలే జయంతి సందర్భంగా శ్రామిక్ భవన్‌లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్.మహిపాల్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, కుల, మత తార తమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బా పూలే ఆశయమన్నారు. సామజిక న్యాయం కల్పించిన భారత రాజ్యాంగాన్ని సమూలంగా మర్చి దాని స్థానంలో కుల, మత విద్వేషంతో కూడిన మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యంగా ఉందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పూలే జీవితాంతం పోరాడారు అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు సీఐటయూ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా & మహీంద్రా ప్రధాన కార్యదర్శి పి.రాజిరెడ్డి, రాక్ వూల్ ప్రధాన కార్యదర్శి నారాయణ, మున్సిపల్ చెత్త సేకరణ యూనియన్ ప్రధా కార్యదర్శి ఎల్లప్ప, నాయకులు సూరి, బాల్ రాజ్, నరేష్, గుండప్ప, నరేష్ గౌడ్ పాల్గొన్నారు

మెదక్ తరలిన బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-జిన్నారం

మెదక్‌లో తల పెట్టిన బూత్ అధ్యక్షుల సమావేశానికి గురువారం మండల పరిధిలో బిజెపి శ్రేణులు తరలి వెళ్లినట్లు మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల బిజెపి బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యం



నవతెలంగా-మనోహరాబాద్

పని చేసే వారికి డబ్బులు ఇవ్వాలని మందలించడంతో డబ్బులు తీసుకువస్తానని వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన తూప్రాన్‌లో గురువారం జరిగింది. తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం తూప్రాన్‌కు చెందిన మహ్మద్ గౌస్‌కు కొడుకు మహ్మద్ ఫయాజ్ (37), ఒక కూతురు ఉన్నారు. తండ్రి కుటుంబ సభ్యులతో కలిసి తూప్రాన్‌లోని స్వంత ఇంటిలో నివాసం ఉంటున్నారు. కాగా బుధవారం ఉదయం ఇంట్లో ఉండగా మావద్ద పనిచేసే వాళ్లకు డబ్బులు ఎందుకు ఇవ్వలేదని మందలించినట్టు తెలిపారు. దాంతో 11 గంటల ప్రాంతంలో ఫయాజ్ డబ్బులు తీసుకువస్తానని కొంపల్లికి తన బుల్లెట్ బండిపై వెళ్లినట్టు తెలిపారు. రాత్రి వరకు కూడా ఇంటికి తిరిగి రాలేక పోయేసరికి ఫయాజ్ సెల్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని వచ్చినట్టు తండ్రి గౌస్ తెలిపారు. ఫయాజ్ గురించి బంధువులు, స్నేహితుల వద్ద తెలుసుకున్నా ఆచూకి దొరకలేదన్నారు. తన కొడుకు ఫయాజ్ ఇంట్లో నుంచి వెళ్లేటపుడు గోల్డ్ కటర్ షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ధరించినట్టు తెలిపారు. ఫయాజ్ ఎత్తు 5.6 ఫీట్లు, ఛామన ఛాయ రంగు, గుండ్రటి ముఖం కలిగి ఉంటాడని తెలిపారు. ఈ మేరకు తూప్రాన్ ఎస్ఐ శివానందం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గణపతి చండీ హెూమం



నవ తెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం ప్రాంగణంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవంలో భాగంగా గురువారం మహాగణపతి చండీ హెూమం నిర్వహించారు. అనంతరం పోచమ్మ బోనాలను తీయడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ సకలజనులు సుఖసంతోషాలతో పాడి పంటలతో వర్ధిల్లాలని భార్యాభర్తలు జంటగా గణపతి చండీ హెూమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంజా బాబు ,రెడ్డి రాకేష్, పున్న బాబురావు, మసుల నాగరాజు, పున్న వెంకటస్వామి, పంజ సత్తయ్య, పంజా గణేష్, జీపి స్వామి ,పంజా శ్రీనివాస్, పంజా అంజనిమహేందర్, జాల పోచయ్య, గేరిగంటి బాబు , మాసుల కరుణాకర్, మాసుల నర్సింలు, స్వామి, జాల రవి, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం



నవతెలంగాణ-మెదక్

జ్యోతిరావు పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం పిలుపునిచ్చారు. గురువారం సిపిఎం మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ సామాజిక న్యాయం కుల మత తారతమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతిబాపూలే ఆశయమన్నారు. సామాజిక న్యాయం, భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాన్ని స్థానంలో కులమత విద్వేషంతో కూడిన మను ధర్మాన్ని ప్రవేశపెట్టడమే బిజెపి లక్ష్యమన్నారు. ప్రజలు చైతన్యంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి బసవరాజ్. కే మల్లేశం, కే నరసమ్మ జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ నాయక్, నాయకులు అజయ్, దుర్గా, యశోద, ముత్యాలు, గౌతమ్, శీను, లచ్చగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లా దీవెనలతో సుభిక్షంగా ఉండాలి

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ - మెదక్

అల్లా దీవెనలతో ప్రజకు సుభిక్షంగా ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని నవాపేటలోని ఈద్గా వద్ద రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మత పెద్దలు ఖురాన్ ప్రవచనాలు వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ హాజరై ముస్లీం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ నెల అంటేనే పవిత్రమైన ప్రేమకు, మానవత విలువలకు గుర్తింపు పొందిన మాసంగా భావించి ప్రతి మైనార్టీ భక్తి శ్రద్ధలతో నలభై రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్ష చేసి శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లింగం, నాయకులు జీవన్ రావు, బొజ్జ పవన్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ సల్లంగా చూడు

అమ్మవారికి ఘనంగా బోనాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి మానేపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ మూడు రోజులపాటు నిర్వహించే జాతర ఉత్సవాల్లో భాగంగా గురువారం రెండో రోజు అమ్మవారికి గ్రామస్థుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బోనాల నిర్వహించారు. బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు రాజిరెడ్డి శాలువలతో సన్మానించారు. అనంతరం అమ్మవారికి గ్రామస్తులు ఒడిబియాలు పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో సుహాసిని నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు నరసింహా రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్లు పోలిరెడ్డి కృష్ణ గౌడ్ మానేపల్లి గౌడ సంఘం సభ్యులు కృష్ణ గౌడ్ శంకర్ గౌడ్ మైసా గౌడ్ పాల్గొన్నారు.

పూలే ఆశయాలను సాదిద్దాం

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-మెదక్

మహాత్మ జ్యోతిరావ్ పూలే ఆశయాలను సాదిద్దామని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జ్యోతిబాపూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారాన్నారు. 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రావ్, గూడూరి ఆంజనేయులు, బొజ్జ పవన్, రమణ, మందుగుల గంగాధర్, హరిత, వెంకటేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్



మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని మనోహరాబాద్ మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో సీఐటీయూ గ్రామపంచాయతీ సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ ఆద్వర్యంలో కార్మికులతో కలిసి జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడినట్టు తెలిపారు. అణగారిన వర్గాల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతా వాది మహాత్మా జ్యోతిబాపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-చేగుంట ం చేగుంట పట్టణానికి చెందిన కర్రే బాలయ్య ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ జోన్ చైర్మన్ అయిత పరంజ్యోతి గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి దశదినకర్మకు 50 కిలోల బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగందుల వెంకటి, కర్రె తిరుపతి ,వంజరి శ్రీనివాస్, అయిత రఘురాములు, కట్ట శ్రీనివాస్, చిత్తారి పాల్గొన్నారు.

అల్లాపూర్ చెరువులోకి అక్రమ మట్టి

- రాత్రికి రాత్రే మట్టిని పోస్తున్న వ్యాపారులు
- చెరువులోని పట్టా భూమిలో మట్టిని పోస్తున్న స్థల యజమాని
- అధికారుల కనుసన్నల్లో అక్రమ మట్టి వ్యాపారం
- కొందరు అధికార పార్టీ నాయకుల అండదండలు





నవతెలంగాణ-మనోహరాబాద్

ఏకంగా చెరువులోనే రాత్రికి రాత్రి అక్రమ మట్టి వ్యాపారులు మట్టిని పోసి చెరువు లోతును తగ్గిస్తున్నారు. అక్రమ మట్టి వ్యాపారులు అధికార పార్టీ అండదండలతోనే వ్యాపారులు చెరువులో మట్టిని పోస్తున్నట్టు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అలాగే మట్టి వ్యాపారులకు అధికారుల నుంచి కూడా అండదండలు ఉన్నట్టు దాంతోనే అడ్డు అదుపులేకుండా మట్టిని పోస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. తూప్రాన్ మండలం అల్లాపూర్ తుమ్మ చెరువులో మెదక్‌కు చెందిన ఒకరు తుమ్మ చెరువులో ఐదెకరాల పట్టా భూమిని కొనొగోలు చేసినట్టు గ్రామస్థులు తెలిపారు. దాంతో చెరువులో ఉన్న భూమిని మట్టిని నింపి ఎత్తు చేసి వ్యాపారం చేయాలనే ఆలోచనతో కొందరు మట్టి వ్యాపారులతో మట్టిని పోయిస్తున్నారు. మట్టి వ్యాపారులు రాత్రికి రాత్రే మట్టిని నింపుతూ అదే సమయంలోనే జేసిబి యంత్రంతో చదును చేస్తున్నారు. ఈ మట్టి వ్యాపారం గత నాలుగు రోజుల నుంచి నడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు అటు ఇరిగేషన్ అధికారులు గాని, ఇటు రెవెన్యూ అధికారులు గాని పట్టుకున్న దాఖలాలు లేవు. మట్టి వ్యాపారం అధికారుల కనుసన్నల్లో నడుస్తున్నట్టు గ్రామస్థులు తెలుపుతున్నారు. అలాగే అధికార పార్టీ నాయకుల అండదండలఉ ఉండడంతోనే రాత్రికి రాత్రి చెరువులో మట్టిని నింపుతున్నారని తెలుపుతున్నారు. చెరువులోనే మట్టిని నింపుతున్నా ఎవరు కూడా అడ్డుకున్న పరిస్థితులు లేకుండా పోయాయి. దాంతో అక్రమ మట్టి వ్యాపారులు అడ్డు అదుపులేకుండా మట్టిని తరలిస్తూ నింపుతున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని నింపుతున్న వ్యాపారులతో పాటు భూ యజమానిపైన కూడా కేసులు నమోదు చేసి నింపిన మట్టిని తొలగించాలని చెరువు లోతు తగ్గకుండా చర్యలు తీసుకోవాలని అల్లాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా చెరువులో మట్టిని నింపుతున్న సంఘటన తమ దృష్టికి రాలేదని వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ అనురాధలు తెలిపారు. అనంతరం రెవెన్యూ ఆర్ఐ నాగరాజు మాట్లాడుతూ తమకు సమచారం ఉందని వెళ్లి పరిశీలించామని భూయజమాని ఎవరో తెలియడంలేదని తెలుసుకుని వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణకు లౌకిక వాదులు ఐక్యం కావాలి

- వికలాంగుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ
- జూన్ 8, 9 తేదీల్లో మెదక్‌లో ఎన్పిఆర్డి జిల్లా 7వ మహాసభలు
- ఎన్పిఆర్డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య



నవతెలంగాణ-మెదక్

రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు లౌకిక వాదులు ఐక్యం కావాలని ఎన్పిఆర్డి రాష్ట్ర కార్యదర్శి యం.అడివయ్య పేర్కొన్నారు. గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా కమిటి సమావేశం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు కె యశోద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని, పార్లమెంట్‌లో తనకున్న మెజారిటీని దుర్వినియోగం చేస్తూ, నిరంకుశవాద, మతోన్మాద మోడీ ప్రభుత్వం దేశంలోని కార్మికుల హక్కులను నాశనం చేసేందుకు ఫాసిస్ట్ పద్ధతులను ఉపయోగిస్తోందన్నారు. భారత రిపబ్లిక్ లౌకిక, ప్రజాస్వామ్య స్వభావాన్ని పూర్తిగా ఆవేశంతో కూడిన, అసహనం, విద్వేషం, హింసల ప్రాతిపదిక కలిగిన నిరంకుశవాద, ఫాసిస్ట్, హిందూత్వ దేశంగా మార్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీజేపీ దాని మిత్రపక్షాలను ఓడించడమే ప్రతి దేశభక్తుని బాధ్యత అని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను తిప్పికొట్టాలన్నారు. పని హక్కును రాజ్యాంగ హక్కుగా చేర్చాలని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ఉపాధికి హామీ కల్పిస్తూ కొత్త చట్టాన్ని రూపొందించాలని నిరుద్యోగ భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్య ప్రయివేటీకరణను ఆపాలని వాణిజ్యీకరణ, మతతత్వకరణ, కేంద్రీకరణ విధానాలను తిప్పికొట్టలన్నారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న వికలాంగుల చట్టాలను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా పెరిగిన ధరలకు అనుగుణంగా వికలాంగుల పెన్షన్స్ ఎందుకు పెంచడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్తులను ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. వికలాంగుల పై వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు కె యశోద మాట్లాడుతూ.. జూన్ 8,9 తేదీల్లో మెదక్ జిల్లా 7వ మహాసభలు మెదక్ పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్స్ వెంటనే మంజూరు చేయాలన్నారు. సదరం క్యాంపులో అర్హులైన వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పోస్టు ఆఫీస్‌లలో పెన్షన్స్ పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు యం బస్వారాజు, జిల్లా ఉపాధ్యక్షులు యం గౌతమ్, శ్రీనివాస్, ముత్యాలు, ఆగమయ్య, సహాయ కార్యదర్శులు చంద్రం, చంద్రమ్మ శ్రీనివాస్, బిక్షపతి, మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కవిత, కిష్టయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజానికి స్ఫూర్తి ప్రదాత జ్యోతిబా పూలే

- కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

మహిళలు విద్యలో అభివృద్ధి చెంది సమాజంలో సమాన అవకాశాలు పొందాలని జ్యోతిబాపూలే చేసిన కృషి నేటి సమాజానికి స్ఫూర్తి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఆడపిల్లలు చదువుకోవాలనే విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి మొదటిగా జ్యోతిబా పూలే సతీమణి సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పించి తద్వారా సమాజానికి విద్యను అందించిన స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిబాపూలే అని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాల కోసం విశేష కృషి చేశారని, సమాజంలో సమానత్వం, అందరూ విద్య నేర్చుకోవాలని, మహాత్మా జ్యోతిబాపూలే నేటి సమాజానికి స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలో నిలిచిపోతారని చెప్పారు. అటువంటి మహనీయుల త్యాగాల ఫలితమే ఇప్పుడు మన సమాజం అనుభవిస్తుందన్నారు. రాజ్యాంగంలో మహిళల రక్షణ వారి హక్కులు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయని వివరించారు. ఏ విధమైన కమ్యూనికేషన్ లేని సమయంలో సమ సమాజ స్థాపనకు మహాత్మా జ్యోతిబాపూలే చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. సమానత్వం దేశంలో సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా వెనుకబడిన ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం జ్యోతిబా పూలే విశేషంగా కృషి చేశారన్నారు. కుల, వర్గ, లింగ వ్యవస్థలకు, సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధులు అని, దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కొరకు జ్యోతిబా పూలే చేసిన కృషి ఎనలేనిదని వివరించారు. అనంతరం వివిధ సంక్షేమ వసతి గృహాలలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగులను శాలువాలు ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్, టీఎన్జీవోస్, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అనురాధ, వసతి గృహ సంక్షేమ అధికారులు, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు









నవ తెలంగాణ-నిజాంపేట

పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు మండల కేంద్రంలోని ఈద్గాలో, కల్వకుంట గ్రామంలోని ముస్లిం సోదరులు కూడా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ ఆధ్యాత్మిక జీవనం కొనసాగించారని ముస్లింల గురువు జనాబ్ పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తితో, ఏకాగ్రత, ఆత్మను క్రమపద్ధతిలో ఉంచుకుని క్రమశిక్షణలతో ఉపవాస దీక్షలు కొనసాగించారని వివరించారు. ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలాయి బలాయి తీసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రత్యేకమైన 'గంగ జమునా తెహజీబ్' గా వర్ధిల్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తలహ , ఇబ్రహీం, అస్గర్, జహంగీర్, మైనుద్దీన్, ఎగ్బాల్, అబ్దుల్, నజీర్, షాదుల్, పాషా, బాబు మియా, రబ్బు, సిద్దిక్, కల్వకుంట మహమ్మద్ మసూద్ అలీ పాల్గొన్నారు

నవతెలంగాణ-నార్సింగి

బుధవారం నెలవంక కనబడడంతో ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ముగిసిన అనంతరం గురువారం ఈద్ ఉల్ ఫితర్ నిర్వహించారు. ముస్లింలు రంజాన్ మాసం అంతా భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు (రోజా), తరావీహ్, ఎతేకాఫ్, చివరి పది రోజులలో షబ్ ఎ ఖదర్ రాత్రి జగరణలు, దాన ధర్మాలు, ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ గడుపుతారు. ఇస్లాం పునాదులు ఐదు స్తంభాలపై ఉంటాయి. అల్లాహ్ ముఖ్య ఆదేశాలైన ఐదు ముఖ్య సూత్రాలలో రోజా, జకాత్ రెండూ ఉన్నాయి. రోజా ప్రతి ముస్లిం, జకాత్ ధనిక వర్గం వారు తప్పక ఆచరించాలని అల్లాహ్ ఆదేశం. రంజాన్ పండుగ కు ఈద్ ఉల్ ఫితర్ అని కూడా అంటారు. ఫితర్ అంటే దానం అని అర్థం. పండుగ నమాజ్ కు ముందు దానం చేయాలని నియమం. మండల కేంద్రంలోని నార్సింగి ఈద్ గాహ్‌లో జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, కమిటీ సభ్యుడు అబ్దుల్ ఖాదర్‌ల ఆధ్వర్యంలో ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జామియా మస్జిద్ ఇమామ్ మహాఫుజ్ ఆలం బోధనలు, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన బోధిస్తూ సమానత్వం, సమన్యాయం, పరమత సహనం, సహాయ గుణం , దయాగుణం వంటి విషయాల గురించి వివరించారు. రంజాన్ నెలలో దైవ ప్రార్థనలో గడిపిన విధంగా ఎల్లప్పుడూ జీవితాన్ని గడపాలని, లోక పరలోక విజయం దైవిక మార్గంలోనే ఉన్నదని, ప్రవక్త ముహమ్మద్ చూపిన మార్గంలోనే నడవాలని, ఇస్లాం శాంతిని కోరే మతమన్నారు. అనంతరం ప్రపంచ శాంతి, ఈద్‌గాహ్‌కు జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు తదితరులు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.




నవతెలంగాణ-మనోహరాబాద్

పవిత్ర రంజాన్ పండగను ముస్లీం మైనారిటీ సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే గ్రామాలలోని ముస్లీ సోదరులు మత పెద్దతో కలిసి భారీ ర్యాలిగా తరలివెళ్లారు గ్రామ శివారులో గల ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్ద ఖాజీ సాబ్ ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనాలు చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. ఈద్గా వద్ద హిందువులు, నాయకులు తరలివెళ్లి ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆలింగానాలు చేసుకున్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి


ముస్లిం సోదరులు ప్రత్యేక మాసం నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు ప్రత్యేక నమాజు ఆచరించారు గురువారం ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఉదయం నుంచి ప్రత్యేక నమాజులతో ప్రారంభించి మధ్యాహ్నం వరకు మసీదులో ఈద్గాల వద్ద మత పెద్దల ఆధ్వర్యంలో నమాజ్ చేశారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాల సిబ్బందితోపాటు సామాజిక వర్గ సభ్యులు పాల్గొన్నారు



నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, తపస్ నాయకులు అంజనేయులు, వంజరి ప్రవీణ్, సిద్దార్థ, మధుసూదన్ రెడ్డి, పులి రమేష్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 567 of 2021.

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,Represented by its Divisional Legal Officer JAGTIAL-2, Branch,V Ramesh S/o Kanakaiah Aged about 32 Years,R/o. Karimangar. ...Disputant

VERSUS

CHEVUTU SRIKANTH & Others
1. Chevutu Srikanth S/o. Dasharatham Age: 28years, Occ: Income From Laxmi Prasanna Digitals, Gangadhara X Road, R/o. H.no. 2-9, Vill:Namilikonda, Mdl: Kodimial, Dist:Jagtial.
2. Akula Raju S/o. Narayana Age: 39years, Occ: Police Constable, Bhumpally Police Station,Mdl: Siddipet, R/o. H.no. 3-49, Vill: Konthanpalle, Mdl: Shivampet, Dist: Medak.
3. Vasam Srinivas S/o. Narayana Age: 57years, Occ: Conductor, TSRTC Vemulawada Depot, R/o. H.no. 1-2-116, Vasavi Nagar, Vemulawada, Dist: Rajanna Siricilla.
4. Sriram Santhosh S/o. Mallaiah Age: 29years, Occ: Prop: M/s. Sri Ram Travels & Earth Movers, Tadijerry, Gangadhara, R/o. H.no. 2-64, Vill: Tadijerry, Mdl: Gangadhara, Dist:Karimnagar.
5. Bondaiah Ramesh S/o. Bal Narsimhulu Age: 31years, Occ: Police Constable, II Town Police Station, Siddipet, R/o. H.no. 1-100, Vill: Mirdoddi, Mdl: Rudraram, Dist: Medak.
6. Samakura Chandra Shekhar S/o. Bhoomaiah Age: 35years, Occ: Prop: M/s. KamalSelections, Gangadhara, R/o. H.no. 1-51, Vill: Thirumalapoor, Mdl: Kodimial, Dist: Jagtial ..... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 30-04-2024 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యం పట్టివేత

- 18 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం



నవతెలంగాణ - కొండపాక

అక్రమంగా విలువ చేసిన రేషన్ బియ్యంను టాస్క్ ఫోర్స్ అధికారులు కుకునూరు పల్లి పోలీసులతో కలిసి గురువారం పట్టుకున్నారు. కొండపాకకు చెందిన సాయి కృష్ణ తన ఇంటిలో ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా దాచిపెట్టినాడని నమ్మదగిన సమాచారంపై సిద్ధిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు కుకునూరుపల్లి పోలీసులు దాడులు చేశారు. 18 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భక్తి శ్రద్ధలతో నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ మాసం గురువారం చివరి రోజు కావడంతో హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి వాహబ్ అన్వర్ ఇంట్లో రంజాన్ పండుగ వేడుకల్లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీ స్కూల్స్, కాలేజీలు ఏర్పాటు చేసి మైనారిటీ ల అభివద్ధికి తోడ్పడిందన్నారు. ముస్లీం సోదరి సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

- ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

అన్ని రంగాల్లో మనుషులంతా సమానత్వంతో జీవించాలని కోరుతూ ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. జ్యోతిరావుపూలే 198వ జయంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి హరీశ్‌రావు పూల మాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సంద్బంగా ఆయన మాట్లాడుతూ సామాజిక దార్శనికుడుగా సంఘసంస్కర్తగా వర్ణ వివక్ష వ్యతిరేక పోరాటానికి బాటలు వేసిన క్రాంతికారుడు పూలే అని అన్నారు. వివక్షలేని సమానత్వ సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త అన్నారు. మహనీయులు డా.బీఆర్ అంబేద్కర్, జ్యోతిబా పూలే, బాబు జగ్జీవన్ రామ్ కన్న కలలను బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిజం చేశామన్నారు. దళిత బంధు, షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రత్యేక ప్రగతినిధి, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్, ఎస్సీలకు నైపుణ్య శిక్షణ, ఎస్సీ, ఎస్టీ లకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక ప్రగతి నిధి, పారిశ్రామికవేత్తలకు అండగా టీఎస్‌ప్రైడ్, గిరిజనులకు ఆత్మగౌరవ భవనాలు, గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలు వంటి అనేక కార్యక్రమాలను ఎస్సీ ఎస్టీల ప్రగతి కోసం ప్రత్యేకంగా అమలు చేశామన్నారు. బడుగు, బలహీన వర్గాల సమగ్రాభివద్ధి కోసం పాటుపడుతూ వారి జీవితాల్లో వెలుగులు నింపామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం జిల్లా సమీకత కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం వెనుకబడిన తరగతుల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198వ జయంతిని ఎన్నికల నియమావళిని అనుసరించి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అట్టడుగు అణగారిన వర్గాల విముక్తి కొరకు జీవితకాలం పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. మానవ హక్కులు కల్పించిన మహాత్ములన్నారు. సామాజిక సమానత్వం కోసం యుద్ధం చేసిన వైతాళికులని పేర్కొన్నారు. సమాజాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసిన తొలి సామాజిక తత్వవేత్త అని తెలిపారు. అంబేద్కర్ లాంటి వ్యక్తి తన గురువు పూలే అని ప్రకటించుకున్నారని గుర్తు చేశారు. పూలే ఆశయాలను రాజ్యాంగంలో ప్రతిబింబించేలా అంబేద్కర్ చేశారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడలో ఎందరో నడుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రేణుకా దేవి, ప్రభుత్వ బీసీ వసతి గహ సంక్షేమ అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు. ,

నవతెలంగాణ-సిద్దిపేట

అందరూ మహాత్మా జ్యోతిరావుపూలే బాటలో సాగాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కషి చేసిన జ్యోతిరావు పూలే బాటలో నేటి సమాజం సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచురణల కమిటీ కో-కన్వీనర్ రాచకొండ భూపాల్, ఎస్టీయూ నాయకులు ఉండ్రాళ్ళ రాజేశం, మంగళంపల్లి శ్రీనివాస్, కంతుల రాములు, ముత్తినేని ఎల్లయ్య, బస్వ రాజ్ కుమార్, శ్రీనివాస్, కష్ణమూర్తి పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు పూలే దంపతుల విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బేగంపేట, వడ్లూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో గ్రామస్తులు జ్యోతిరావు పూలే దంపతుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జ్యోతిరావు పూలే బాటలో సాగాలని, ఆయన మనందరికీ మార్గదర్శకులని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

అట్టడుగు వర్గాలకు అక్షర దీపం అందించిన మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే అని మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ జాలని యాదగిరి, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని చేబర్తి గ్రామంలో మహాత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి వేడుకలను మహనీయుల ఉత్సవాల కమిటీ నాయకులు శమ్మని కనకరాజు, చాట్లపల్లి కష్ణలతో కలసి మహాత్మా జ్యోతి రావు, సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త, సామాజిక దార్శనికులు జ్యోతిరావు పూలే అని అన్నారు. దేశానికి పూలే అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు గ్యార మల్లేశం, గుడాల శేఖర్ గుప్తా, కీర్తి రాంబాబు, కొండ యాదగిరి ఉన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

అనగారిన జీవితాల అక్షర జ్యోతి మహత్మ జ్యోతి భా పూలే అని జనవిజ్ఞాన వేదిక, నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మొలుగు బాలరాజు అన్నారు. మహత్మ జ్యోతి భా పూలే 198వ జయంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సమీపంలో గల మహత్మ జ్యోతి భా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూస్ సభ్యులు చందులాపురం కనకయ్య, ప్రధాన కార్యదర్శి కే.స్వామి, సభ్యులు పి. బద్దిరాజు, కే.మల్లేశం, ఎం. పరశు రాములు, పి.నర్సింలు, పి. బాలకిషన్, కర్రె .రవి, ఏ. నవీన్, రామస్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా సిద్దిపేట పట్టణం ఓల్డ్ బస్టాండ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి, జిల్లా కోశాధికారి ఎం. కష్ణ, జిల్లా పూర్వ అధ్యక్షులు పి.నగేష్, జిల్లా కార్యదర్శులు టీ. శివలింగం, జిల్లా కమిటీ సభ్యులు జే.నరసింహులు, కే. స్వామి, బి.రాకేష్, ఏ.రాములు, ఎం . బాలరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్

జ్యోతిరావు పూలే ఆశయాల సాధన సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జ్యోతిరావు పూలే 198 జయంతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోపాలస్వామి మాట్లాడుతూ తొలి సామాజిక విప్లవకారులు మహాత్మ జోతిబా పూలే అన్నారు. విద్య ద్వారానే సమాజంలో మెరుగైన మార్పులు వస్తాయని నమ్మిన పూలే పాఠశాలలు ప్రారంభించారన్నారు. వితంతు వివాహాలు చేయడం, శ్రమతో సంపద సష్టించిన శూద్రులకు, అతిశూద్రులకు చదువు నేర్పడనికి పాఠశాలలు నెలకొల్పారన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సామాజిక సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, కష్టారెడ్డి, తిరుపతి రెడ్డి, భూపతి రెడ్డి, శిరీష, శ్రీనివాస్, సంజీవ్, అంజయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

మహిళ గురుకులంలో గురువారం 'పూలే' జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీ.భాస్కర్‌రావు తెలిపారు. జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి పూలే ఆశయాలను స్మరించుకున్నారు. మహిళలకు విద్య, కుల నిర్మూలన, సాంఘిక దురచారాలను పారద్రోలాడానికి పూలే కషి చేశారన్నారు. మెదక్ ఆర్‌సీఓ ప్రభాకర్‌రావు ప్రసంగించారు. నిరక్షరాస్యత తొలగడానికి ప్రతి ఒక్కరు కషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గోవింద రావు, భాగ్య లక్ష్మీ, అధ్యాపక బదం, విద్యార్థులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొండపాక

పలు గ్రామాల్లో జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొండపాక, దుద్దెడ, వెలికట్ట క్రాస్ రోడ్డు గ్రామాల్లో పులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతుల నరేందర్ , ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఆరె భాస్కర్, పంబాల సురేందర్ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మహాత్మ జ్యోతి రావు పులే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అందరూ చదువుకోని ఎదగాలనే లక్ష్యం కోసం పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ నళిని దేవి, బొజు రమా దేవి, పెరుక భాగ్య రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, బొల్లి కల్పన, వాలా సుప్రజా నవీన్ రావు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ



యువత మహాత్మ జ్యోతీరావుపూలేను ఆదర్శంగా తీసుకోవాలని న్యాయవాది జేరిపోతుల కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని చెంచల్‌చెర్వుపల్లి గ్రామంలో జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతో సామాజిక అసమానతలు తొలగించిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంద సురేష్, తిమ్మాపురం సంపత్‌రావు, పిడిశెట్టి కుమారస్వామి, జేరిపోతుల మల్లేష్ ఎల్లబోయిన మల్లేశం, ఆవుల చిన్నమహేందర్, గౌరబోయిన సంపత్, ముడికె శ్రీనివాస్, బట్టు ముకుందారెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు



నవతెలంగాణ -గజ్వేల్

భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్న కుట్రలను ఓటు అయుధంతో తిప్పికొట్టాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతి బాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రచారోద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల జీవితాలకు చదువు అనే అయధాన్ని ఇచ్చి బ్రహ్మణీయ దోపిడి నుండి పూలే కాపాడారని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు పి.ఎల్లయ్య, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, ప్రజా కాళకారులు జాలిగామ బాల్ నర్సయ్య, ఎర్ర మల్లేశం, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

సస్పెన్షలో మర్కుక్ ఈజీఎస్ ఈసీ, టీఏలు, ఎంపీఎం

నవతెలంగాణ-మర్కుక్

ఎన్నికల ప్రవర్తనా నయమావళిని ఉల్లంఘిస్తూ రాజకీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న 106 మంది ఉద్యోగులపై వేటు వేస్తూ జిల్లా పరిపాలనాధికారి మిక్కిలినేని మనుచౌదరి ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. వీరిలో మర్కుక్ మండలానికి చెందిన ఈజీఎస్ ఈసీ రాజు, సీవో రాజు, టీఏలు సురేష్, నరేష్, ఐకెపి ఎపీఎం కిరణ్, రమేష్ ఉన్నారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పి.వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి సెర్ప్, ఈజీఎస్ ఉద్యోగులతో సమావేశమయ్యారనే ఫిర్యాదు మేరకు ఉద్యోగులపై వేటు పడింది.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మారెళ్ళ భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

సీఎం రేవంత్‌రెడ్డిని మద్దూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ భాస్కర్ రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయ న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం మునుగోడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ నియోకజవర్గ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంట్లో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

గజ్వేల్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-మర్కుక్ గజ్వేల్ పట్టణంలోని శోభ గార్డెన్ లో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మర్కుక్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంత్రులు కొండ సురేఖ, దామోదర రాజనర్సింహ్మా, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు హాజరుకానున్నారన్నారు. కార్యకర్తలు సకాలంలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

19వ వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీశ్ తండ్రి మృతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ బొజ్జ హరీశ్ తండ్రి బొజ్జ తిరుపతి అనారోగ్యంతో మృతిచెందగా గురువారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. హరీశ్ తండ్రి బొజ్జ తిరుపతి మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కేజ్రీవాల్ పాలనొద్దు...అజారే వంటి వాళ్ళు కావాలి

- మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

అవినీతికి పాల్పడ్డ కేజ్రీవాల్ పాలనొద్దని, అన్నా హజారే వంటి నీతిమంతుల పాలన కావాలని మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని మార్నింగ్‌వాక్‌కు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీశ్‌రావు, ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, కేటీఆర్ కూడా జైలుకెళ్తారన్నారు. నరేంద్ర మోడీ హట్రిక్ ప్రధాన మంత్రి అవుతాడన్నారు. దేశ భవిష్యత్తు దష్టిలో పెట్టుకుని ఓట్లు వేయాలని అభ్యర్థించినట్లు తెలిపారు. 30 సంవత్సరాలు కలెక్టర్ గా పనిచేసిన అని చెప్పుకున్న వెంకటరామిరెడ్డి ఎన్నికల సమయంలో అనుమతులు తీసుకొని సమావేశం పెట్టుకోవాలని మర్చిపోవడం దురదష్టకరమన్నారు. ఫ్లయింగ్ స్కాడ్ ఫిర్యాదు మేరకే 106 మంది ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారని, ఆ కుటుంబాలు బాధలో ఉన్నాయన్నారు. తాను కూడా బాధలో ఉన్నానని అన్నారు. చిరుద్యోగులపై చర్యలు తీసుకున్న కలెక్టర్, వెంకట్రాంరెడ్డి పై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. నేను గతంలో ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలు, తన కరపత్రంపై ఎక్కడైనా చర్చకు సిద్ధమన్నారు. హరీశ్‌రావు, ప్రభాకర్ రెడ్డిలు వ్యవసాయం చేస్తానంటే రెండు ఎడ్లు ఒక నాగలి ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, విభీషణ్, మార్కండేయులు, పాల్గొన్నారు.

పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-తొగుట

పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ ఆహ్వాన పత్రికను గురువారం కాంగ్రెస్ నాయకులకు అందించారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో పెద్దమ్మ ఆలయంలో ఈ నెల 20న జరిగే పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవానికి హాజరుకావాలని మెదక్ ఎంపి అభ్యర్థి స్వగహంలో నీలం మధు ముదిరాజ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలకు లింగాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం నాయకులు పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహెూత్సవానికి హాజరవుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి పలువురు లింగాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు నీలం మధు, చెరుకు శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నీలం మధు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతానరేందర్‌రెడ్డి, శ్రీశైలంలతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వి. కరుణాకర్, కొత్తపల్లి బాను, రామ స్వామీ, మస్కూ రి నర్సింలు, కొంగారి ప్రదీప్, సంజీవ్, బీజేపీ కొత్త పల్లి రాజు, దాసని మహిపాల్, దాసని అశోక్ ఉన్నారు.

సూరంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. 132 మంది రోగులు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, బీజకుట్టు, కనుతులు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సెక్రటరీ సతీష్, కారోబార్ జీవన్, డాక్టర్లు జాహ్నవి, కీర్తి సుహాని ,శ్రీయ, సాధిర్ మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సురేష్, శివాని పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. గజ్వేల్ ప్రాంతానికి చెందిన రాచకొండ ప్రశాంత్ ఎన్ఎస్‌యుఐ మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియామకమైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైదరాబాదులో మైనంపల్లి హను మంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీల మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

హిందూ ముస్లీంల మధ్య సోదర భావాన్ని పెంచే ఇస్తార్



నవతెలంగాణ-రాయపోల్

రంజాన్ పవిత్ర మాసంలో ఇఫ్తార్ విందు హిందూ ముస్లీంల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సయ్యద్‌నగర్ గ్రామంలో ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మామిడి మోహన్‌రెడ్డి ఇఫ్తార్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లీంలకు పవిత్ర మాసం రంజన్ అని, ముస్లీం సోదర, సోదరీమణులు కఠినమైన ఉపవాస దీక్షలు ఉంటారన్నారు. ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ముస్లీం సోదరులు, మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కతి మన తెలంగాణ వారిదిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లపల్లి కనకయ్య, మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, మండల అధికార ప్రతినిధి కష్ణ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దయాకర్, నాయకులు మహేష్, దుర్గాప్రసాద్, విజ్ఞాన్ ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ చారి, నర్సింహారెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్, దేశమంతా రెడ్డి, ప్రకాష్, జాఫర్ పాల్గొన్నారు.

మహనీయుల బాటలో ధర్మ సమాజ్ పార్టీ



నవతెలంగాణ-సిద్దిపేట

మహనీయుల బాటలో ధర్మ సమాజ్ పార్టీ నడుస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మణ్, రవిబాబులు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే, డా. బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్సీరాంల జయంతులను పురస్కరించుకొని ధర్మ సమాజ పార్టీ మొదటి ప్లీనరీ సందర్భంగా రథయాత్ర, శోభయాత్ర స్థానిక బీజేఆర్ చౌరస్తా నుండి పూలే అంబేద్కర్ చౌరస్తా, విక్టరీ చౌరస్తా గాంధీ చౌరస్తాల మీదుగా ప్రెస్ క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా మొదటి ప్లీనరీ సందర్భంగా మహనీయులకు ఘన నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాన్ని నిర్మించడమే మహనీయులకు ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సదన్ మహరాజ్, రాష్ట్ర నాయకురాలు జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షుడు చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, జిల్లా నాయకులు బుగ్గరాజు, సతీష్, ఎల్లన్న, దీపక్, అనిల్, అంజిబాబు, ప్రసన్న, పరమేశ్వరి పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్ సేవలో అభినందనీయం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట అలయన్స్ క్లబ్ చేస్తున్నారు సేవలు అభినందనీయమని, నిరుపేదలకు సహాయం చేయడంలో ముందు ఉంటున్నారని అలయన్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ బాలచంద్రన్ అన్నారు. గురువారం అలయన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ క్యాబినెట్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం స్థానిక వైశ్య భవన్‌లో జిల్లా గవర్నర్ చకిలము బాలచంద్రము అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సెకండ్ ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ శాస్త్రి, వి ఎం రావులతో కలిసి ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు సుమారు 250 సభ్యులతో ప్రోగ్రాం నిర్వహించడం, విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. భగీరథి అధ్యక్షురాలు జిల్లా రేణుక ఒక పేద అమ్మాయి జీవనోపాధి గురించి కుట్టు మిషన్ అందజేయాగా, శివాజీ క్లబ్ సభ్యులు డాక్టర్ భాస్కర్ (లోహిత్ సాయి హాస్పిటల్) ప్రతినెలా పదివేల చొప్పున ఒక సంవత్సరం పాటు ఇవ్వడానికి ఒప్పుకొని ఈనెల 10 వేల రూపాయలు సేవా కార్యక్రమాల కోసం అందజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు ఈశ్వర్ చరణ్, రామచంద్రం, ఆత్మ రాములు, వైకుంఠం, రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మ గుడి నిర్మాణానికి విరాళాలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల నిర్మిస్తున్నటువంటి దుర్గమ్మ దేవాలయ నిర్మాణానికి భారీగా విరాళాలు అందుతున్నాయని సర్పంచి ముత్యాల సంజీవరెడ్డి అన్నారు. గురువారం కట్కూరు వాస్తవ్యులు చింతల సురేందర్ రెడ్డి, కవిత దంపతులు వారి తండ్రి చింతల ఆదిరెడ్డి జ్ఞాపకార్థంగా రూ.25,116 విరాళంగా అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ న భ్యులను గుడి కమిటీ తరపున శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య, చింతల మల్లారెడ్డి, సూరం సమ్మిరెడ్డి, జాగిరి దేవేందర్‌లతో పాల్గొన్నారు.

మార్కెట్‌ను ప్రారంభించిన కౌన్సిలర్



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఏర్పాటు చేసిన వెజిటేబుల్ మార్కెట్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికవాడలో అన్నివేళలా కూరగాయలు దొరికేలా మార్కెట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు సరసమైన ధరలలో అమ్మకాలు జరపాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులను మార్కెట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, స్థానిక నాయకులు రాజ్ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజు, వెంకటయ్య, రాజ్ గోపాల్, రవితేజ, దిగంబర్, భాస్కర్, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పోరాడుదాం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్



నవ తెలంగాణ-హత్నూర

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సిరిపురంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడుదామన్నారు. సామాజిక న్యాయం, కుల, మత తార తమ్యాలు లేని సమాజాన్ని స్థాపించడం జ్యోతి బాపులే ఆశయమన్నారు. సామజిక న్యాయం, కల్పించిన భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాని స్థానంలో కుల, మత విద్వేషంతో కూడిన మనుధర్మాన్ని ప్రవేశ పెట్టడం బీజేపీ లక్ష్యం అన్నారు. ప్రజలు చైతన్యంతో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ,శ్రీకాంత్, కార్తీక్, రవి,రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఈత చెట్లను నరికేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలి

కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



నవతెలంగాణ-వట్‌పల్లి

కల్లుగీత కార్మికుల జీవనాధానమైన వృత్తిని దెబ్బతీస్తూ ఈత చెట్లను నరికేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.ఆశన్న గౌడ్, రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. వట్‌పల్లి మండలంలోని మేడికుంద రోడ్డుపక్కనే ఉన్న భూముల్లో ఉన్న ఈత చెట్లను కొందరు వ్యక్తులు నరికేసిన విషయం తెల్సిన వెంటనే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధి బృందం గురువారం సంఘటనా స్థలాన్ని సందర్శించింది. వందలాది ఈత చెట్లను నరికేయడంతో పాటు వట్‌పల్లి-గట్టుపల్లి మధ్యన కూడా ఈత చెట్లకు నిప్పుపెట్టి తగుల పెట్టారన్నారు. రెండు చోట్ల కూడా ఈత చెట్లను లేకుండా చేసేందుకు ప్రయత్నించారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారుల జీవనాధారమైన వృత్తిని దెబ్బతీయడం అన్యాయమన్నారు. రియల్టర్లు ఏలాంటి అనుమతుల్లేకుండా చట్టవిరుద్దంగా ఈత చెట్లను నరికేస్తున్నారన్నారు. రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు జోక్యం చేసుకుని ఈత చెట్లను నరికేసిన, తగులబెట్టిన వ్యక్తులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి శిక్షించాలన్నారు. ఈత చెట్లను నరికేస్తున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లనే భూస్వాములు, రియల్టర్లు రెచ్చిపోయిన చెట్లను తొలగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.జంగన్న గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా శివాచార్య మహాస్వామి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -సదాశివపేట

సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామం శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమ పీఠాధితులు ష.బ్ర. శ్రీ. శివయోగి శివాచార్య మహాస్వామి 29వ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ష.బ్ర. శ్రీ కొట్టురేశ్వర మహా స్వామి వారి ఆధ్వర్యంలో ఉదయం గంటలకు శ్రీ కోటి బిల్వ లింగేశ్వర స్వామికి రుద్రాభిషేకము తదుపరి శివయోగి శివాచార్య మహా స్వామి వారికి సుగంధ లేపనములతో మంగళ స్నానము తదుపరి వారి పాదపద్మములకు పాదపూజ లక్ష పుష్ప బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల ఫలములచే తులాభార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కొట్టురేశ్వర మహాస్వామి మాట్లాడుతూ గురు గంగాధర మహాస్వామి ఈ ప్రాంతంలో భక్తులను భక్తి మార్గంలో నడిపించేందుకు విశేషమైన కృషి చేశారన్నారు. వారు చూపిన మార్గంలోనే మేము సైతం ముందుకు నడుస్తున్నామన్నారు. శివయోగి శివాచార్య మహా స్వామి మాట్లాడుతూ గురు గంగాధర మహాస్వామి అనేక రకాల ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి భక్తుల్లో దైవచింతనను నింపారన్నారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య స్వామి, అల్ పూరి విశ్వనాథం, మడివాలయ స్వామి, జంగం మహేష్ స్వామి, ఈశ్వరయ్య స్వామి, విజయ స్వామి, అర్చక బృందం, వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొని కోటి విలువ లింగేశ్వర మహాస్వామి, శివచార్యుల దర్శనం చేసుకుని మహా ప్రసాదము స్వీకరించారు.

ముస్లిం సోదరులకు శీతల పానీయాలు



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

రంజాన్ పండుగ సందర్భంగా గురువారం బొల్లారం ఈద్గా వద్ద బొల్లారం బీజేపీ పార్టీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ముస్లిం సోదరులకు శీతల పానీయాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో అందరూ ఒకటేనని ముస్లిం, క్రిస్టియన్, హిందూ సోదరులు కలిసిమెలిసి సేవాభావంతో కలిసి ఉండాలని తనకు కులమతాలు లేవని, తాను అందరిని ప్రేమిస్తానని తనకు అందరూ ఒకటేనన్నారు. అన్ని మతాల పట్ల తనకు విశ్వాసం ఉందన్నారు.

మల్లన్నకు జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ పూజలు



నవతెలంగాణ-జిన్నారం : జిన్నారం మండల పరిధిలోని సోలక్ పల్లి పంచాయతీ పరిధి గ్రామమైన ఇమామ్ నగర్‌లో నిర్వహిస్తున్న మల్లన్న జాతర ఉత్సవాలలో గురువారం సంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, రాజేష్, భార్గవ్, కృష్ణ, అంజనేయులు, పరమేష్ రెడ్డి, శాంతవర్మ రెడ్డి, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, బీఆర్ఎస్ జిన్నారం మండల అధ్యక్షులు జిన్నారం నాయికోటి రాజేష్ బృందం పాల్గొన్నారు.

మెదక్ గడ్డపైన కాషాయ జెండాయే లక్ష్యం

నవతెలంగాణ-తొగుట : మెదక్‌లో బీజేపీ గెల్వడం ఖాయమని చందాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. గురువారం మెదక్ పట్టణ కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి మండల బీజేపీ నాయకులతో కలసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, బూత్ అధ్యక్షులు లచ్చోళ్ళ గణేష్, గొల్ల స్వామి యాదవ్, మాదారం ప్రవీణ్, నాయకులు పోతరాజు శంకర్, షేర్ పల్లి పర్షరాములు, దొమ్మాట ఎల్లయ్య, మాదారం రవి, మరుపల్లి రాజు గౌడ్ పాల్గొన్నారు.

బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన వైతాళికుడు పూలే











నవతెలంగాణ-సంగారెడ్డి

మహాత్మా జ్యోతిబాపూలే 198 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అందరూ చదువుకుంటే కుటుంబంతో పాటు, సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని, మహనీయుల చరిత్రను తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో..

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు, బి సి బహుజన నాయకులు, పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ మహేంద్ర,అమిది పురం మహేష్ కుమార్, బి సి సంఘం జిల్లా నాయకులు కుమ్మరి సాయిలు, నాయకుల పాండు రంగం, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో

మహాత్మ జ్యోతి బా పులే జయంతి సందర్భంగా సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద టీపీటీఎఫ్ నాయకులు జ్యోతిరావు పూల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమ నాయకులు రాములు, రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్‌లు మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, సతి సహగమనం లాంటి సామాజిక రుగ్మతలు రూపుమాపేందుకు, వితంతు పునర్వివాహాల కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ యం. లక్ష్మయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు మర్రి ప్రశాంతి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, ఆడిట్ కమిటీ కన్వీనర్ జగన్నాథం, అకాడమిక్ సెల్ సభ్యులు పుండరీకం, సీనియర్ నాయకులు కె. నర్సింలు, ఆనందం, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-కల్హేర్,

కల్హేర్ మండలంలోని క్రిష్టాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 197 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి బాపులే చిత్ర పటానికి వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక కార్యకర్త మేధావి కుల వ్యతిరేక సామాజిక సంఘసంస్కర్త జ్యోతి బాపులే అని అన్నారు. బడుగు బలహీనర్గాలకు చదువు కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడన్నారు. చదువు ద్వారా మాత్రమే యువకుల ప్రజలు అత్యున్నత శిఖరం చేరుకుంటారన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బైండ్ల అశోక్, ఉపాధ్యక్షులు యెర్ర సాయిలు,రవీందర్,మైపాల్,సాయిలు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- రాయపోల్

బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన వైతాళికులు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలంగాణ మాల మహానాడు మండల అధ్యక్షులు రాంపల్లి సతీష్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాంపల్లి సతీష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చీకటిని తరిమే వెలుతురు సామాజిక శాస్త్రవేత్త అన్నారు. సామాజిక అసమానతల్లో నలిగిపోతున్న బతుకుల్లో విద్య ద్వారా కొత్త వెలుగులు నింపిన మహనీయులన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు బ్యాగరి స్వామి, బాలకష్ణ, కరుణాకర్, నవీన్, శివకుమార్, రాజు, స్వామి, వినయ్ కుమార్, అజయ్, నాగరాజు, దేవరాజ్, సత్యనారాయణ, భాను ప్రసాద్, భరత్, స్వామి పాల్గొన్నారు.

శాంతికి చిహ్నం రంజాన్





















నవతెలంగాణ-సిద్దిపేట

ప్రేమకు, శాంతికి చిహ్నం రంజాన్ పండుగని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా సిద్దిపేటలోని ఇక్బాల్ మినార్ మసీద్ వద్ద మస్లీం సోదరులను కలసి రంజాన్ శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లీం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఉంటారని అందరికీ అల్లా ఆశీర్వాదం ఉంటుందన్నారు. ప్రార్థనలు సమాజ శ్రేయస్సుకు దోహదప డతాయన్నారు. 20 ఏండ్లుగా సిద్దిపేటలో రంజాన్ పర్వదినాన ముస్లీం సోదరులకు అలాయ్ బలాయ్ చేసుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. ఈ రోజు పండగలో పాలుపంచుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, మస్లీం మత పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని మసీదుల వద్ద ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికష్ణ ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-మునిపల్లి

ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మునిపల్లితో పాటు ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ఒకచోట కూడి అన్నా దమ్ముల్లా కలసి నమాజ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ఒకరికి ఒకరు అ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు.

నవతెలంగాణ-కల్హేర్

రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్హేర్ మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం మైనార్టీ ముస్లిం సోదరులు మసీదుకు వెళ్లి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మొల్సాబ్, ముస్లిం మేత మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- రాయపోల్:

రాయపోల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లీం సోదరులు మజీద్ లు, ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని మంతూరు, రాంసాగర్, సయ్యద్ నగర్, రాయపోల్ తదితర గ్రామాల్లో రంజాన్ పండుగను సంబరంగా నిర్వహించారు.

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు, దూల్మిట్ట, మండలంలోని అన్ని గ్రామాలలో రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈదుగా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. రంజాన్ పండుగ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఏఎస్ఐ జిల్లా జగదీష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

నవ తెలంగాణ - కొండపాక

కొండపాక, కుకునూరుపల్లి మండలంలో రంజాన్ వేడుకలను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు . కుకునూరు పల్లి గ్రామంలో బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి మండల కో-ఆప్షన్ మెంబర్ అజీముద్దీన్, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు మర్పడగా దుద్దెడ తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పలు గ్రామాలలో ముస్లీంలు సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే నూతన వస్త్రాలను దరించి ఈద్ దర్గాల వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, ఒక్కరి నొక్కరూ శుభాకాంక్షలు తెలియ జేసుకుంటూ రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు గౌస్ ఖాన్, జహంగీర్, కాసీం, రజీమ్, అఫ్సర్, బాబా, అన్వార్, దస్తగిరి, ఆఫ్జాల్, మొహమ్మద్, గౌస్ ఉన్నారు.

నవ తెలంగాణ-రాయపోల్

మత సామరస్య పరిరక్షణకు ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ నివాసంలో కలిసి రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటి అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సికిందర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ - మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల వ్యాప్తంగా రంజాన్ పండుగ వేడుకలను ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు అలాయి బలాయి ఇచ్చుకుంటూ రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియ చేశారు. అల్వాల గ్రామంలోని ఈద్గా ప్రాంతంలో ఎంపీపీ సాయిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ మాసాన్ని పూర్తి చేసుకున్న ముస్లింలకు పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు హైమద్, జాంగిర్, నసీరుద్దీన్ గుట్టల్ మౌలానా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లీంలు ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు అలై బలై చేసుకొని శు భాకాంక్షలు తెలియజేశారు. నంగునూరు మండల కేంద్రంలో ముస్లీం సోదరులకు మండల కో-అప్షన్ సభ్యులు ఎం.డి. రహీం పాషా, మాజి సర్పంచ్ దేవులపల్లి యాదగిరి, నాయకులు చెలికాని మల్లేశం, ఉల్లి మల్లయ్య, ఇమ్రాన్, జహీర్, సల్మాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ- జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల కాంగ్రెస్ మండల నాయకులు అజీజ్ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేశిరెడ్డి రవిందర్ రెడ్డి అతిథ్యాన్ని స్వీకరించారు.అనంతరం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వెళ్లిన వారిలో జగదేవపూర్ మాజీ సర్పంచ్ కర్ణాకర్, పీర్లపల్లి ఎంపీటీసీ మహేందర్ రెడ్డి, నాయకులు దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, వెంకటేష్, బింగి నర్సింలు, మండల నాయకులు ఉన్నారు.

రైతాంగ సమస్యలపై ఏఐకేఎస్ పోరాటాలు



నవతెలంగాణ- సిద్దిపేట అర్బన్ : దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేసేది ఏఐకెఎస్ మాత్రమేనని తెలంగాణ రైతు సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట రైతు సంఘం ఆఫీస్ వద్ద అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రైతు సంఘం జెండా ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1936 ఏప్రిల్ 11 న వలస పాలనకు భూస్వామ్య పీడనకు కంపెనీ వ్యవసాయానికి వడ్డీ వ్యాపారుల దోపిడీతకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెల్లు బికిన రైతుల పోరాటం సంఘటిత పర్చే క్రమంలో ఉత్తరప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, బెంగాల్ తెబాగ రైతాంగ పోరాటం, కేరళ ఉన్నప్ప వాయిలార్ రైతాంగ పోరాటం, మహారాష్ట్ర వర్లి ఆదివాసీ గిరిజన రైతాంగ పోరాటాల్లో అఖిల భారత కిసాన్ సభ భాగస్వామి అన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రైతు సంఘం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సల్లారపు తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు కష్టారెడ్డి, తిప్పారపు శ్రీనివాస్, రాజ వర్ధన్ రెడ్డి, కనుక చారి, భూపతి రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

ఏఐకేఎస్ 88వ ఆవిర్భవ వేడుక

నవతెలంగాణ - కొండపాక

ఆల్ ఇండియా కిసాన్ సభ 88వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ గ్రామపంచాయతీ సీపీఐఎం, ప్రజా సంఘాల ఆఫీస్ వద్ద గురువారం ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం మండల కార్యదర్శి మూడోజు కవకాచారి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఉద్యమంలో భాగంగా ఆవిర్భవించిన ఏఐకేఎస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు జమిందారులకు వ్యతిరేకంగా సంస్థానాలలో పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు భూములు పంచిందన్నారు. రానున్న రోజులలో మండలంలో నెలకొన్న రైతంగా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండల ఉపాధ్యక్షులు అమ్ముల బాలనర్సయ్య, నాయకులు గొడుగు రాములు, కెంబసారం కనకయ్య, గొడుగు నారాయణ, కొత్త బిక్షపతి, కష్టారెడ్డి, సత్తిరెడి, మల్లేశం పాల్గొన్నారు

జగదేవపూర్ గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ జగదేవపూర్ : జగదేవపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటి అధ్యక్షునిగా కొత్త నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా దండే వెంకట్ , యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా బింగి నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక మండల పార్టీ అధ్యక్షుడు రవిందర్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది.

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షునికి సన్మానం

నవ తెలంగాణ- దౌల్తాబాద్ : నూతనంగా మండల పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ రహీముద్దీన్‌ను రంజాన్ పండగ సందర్భంగా ఘనంగా శాలువతో సన్మానం చేశారు. సందర్భంగా ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మెదక్ గడ్డమీద గులాబీ జెండాను ఎగర వెయ్యాలని అన్నారు. కాంగ్రెస్ ,బిజెపి పార్టీల మాయమాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేదన్నారు. కార్యకర్తలు సైనికులగా పని చేయాలన్నారు..

బీఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బీజేపీలో చేరిక

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో గురువారం చేరారు. ఆ పార్టీలో చేరిన వారిలో గుండెగోని రవి, రాజు, చెట్కూరి యుగేందర్, గజ్జల రామకష్టారెడ్డి, పోగుల హరీష్, చింతల యాదవరెడ్డి, నారదాసు సాయికుమార్, ఇప్పకాయల శ్రీధర్, జి సందీప్‌రెడ్డి, వంశీ, కర్ణాకర్‌లకు బూర నర్సయ్య గౌడ్ పార్టీ కండువా కప్పు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బీజేపీ జిల్లా కార్యదర్శి రేబర్తి, వంగపల్లి గ్రామాల ఎంపీటీసీ కూరెళ్ళ రాజు, నాయకులు కిరణ్ కుమార్ ఉన్నారు.